# ముగ్గుల కథ

ధనుర్మాసారంభః అని కాలండరు మీదచదివింది మాధవి డిసెంబర్ పదహారవతేదీ. నెలరోజులకి సంక్రాంతి వస్తుంది. "ఇవాళే మొదలు" అనుకుని వాకిలిముందు చిమ్మికళ్లాపిచల్లి దోడ్లో వని కానిచ్చి వచ్చింది. నేల ఆరింది. ముగ్గు తెచ్చి ముగ్గువేసింది, క్రాంతికుమారి అనే యెదురింటి అమ్మాయి మేడదిగివచ్చి చూసింది,

యెంతబావున్నదో తివాసి వరిచినట్టున్నది. ప్రింట్‌చేసినట్టున్నది, యేదైనా మోల్డ్‌వున్నదా. ఇంకా పొద్దుపొడవలేదు. సూర్యకిరణాలు పరుచుకున్నాయంటే మెరిసిపోతుంది. ముగ్గు, నీలాలూ, పచ్చలు, రవ్వలూ చల్లినట్లుంటుంది. ఈ ముగ్గుపేరేమిటి? అనడిగిందినిలబడి.

"నాగబంధం."

సరీగ్గా సరిపోయింది. దీనిపేరు.

-(-)-

గుమ్మడిపండు. అని నవ్వింది మాధవి మోల్డ్‌లేదు చేత్తోనేవేస్తా ఇవన్నీ రేఖాగణితంలాగా గీతల ముగ్గులు చుక్కల ముగ్గులింకాబావుంటాయి, లెక్కలతోనిండివుంటాయి. పెద్దవీ చిన్నవీ వున్నాయి.

యెన్నాళ్లిట్లావేస్తారూ?

ఒకనెలవేస్తారు. సంక్రాంతి వచ్చేస్తుంది. వీటిపేరే సంక్రాంతి ముగ్గులు,

అన్నీ చూడకుండానే వేస్తారా. పుస్తకముంటుందా? ముగ్గుల పుస్తకాలమ్ముతారు. నాకక్కర్లేదు, చాలా చిన్నప్పటి

నించేవేస్తున్నాను. తల్లికీ అక్కకూ సాయపడుతూ వచ్చాను మాకు ఆవు వుండేది. గొబ్బి పెట్టేచ్చేవారు.

మరి యీచుట్టూతా డిజైనూ?

అది సీనారేకు గొట్టంతోనూ వేయచ్చు. మునుపుకోయ వాళ్లు వెదురుకి కన్నాలువేసి దొర్లించే పద్ధతి కనిపెట్టితెచ్చేవారు రాతిముగ్గుగానీ, సున్నంబియ్యప్పిండీ కలిపిగానీ పోసి పెట్టచ్చు చేతితోనూవేయచ్చు ఇపుడు రేకుగొట్టాలూ ఫ్రేములూ దట్టమైన కాగితాలు డిజైన్లువేసి అమ్ముతున్నారు, ఉదయ మైంది. నువ్వెక్కడేవుండు. అనిదోడ్లోకి వెళ్లి గొబ్బెమ్మలు పీటమీద వళ్లెంలోనూ పెట్టితెచ్చింది పసుపూ కుంకంబొట్లుగా పెట్టి తెల్లని బియ్యప్పిండి ప్లస్‌లాగా కనబడేట్లు గీతలు వేసి. పూలు పెట్టివున్నాయి. ముగ్గుమీద అందంగా గొబ్బెమ్మల మర్చింది మాధవి.

ఇవెట్లాచేస్తారు? అనడిగింది వినోదపడుతూ.

ఆవు డంగ్ తాజాది తీసుకుని బంతిలాగా చేసి పసుపూ కుంకం బొట్లుగా పెట్టి పిండితోచారలేసి పూలుంచాలి, పొర, గుమ్మడి, బంతి, గన్నేరు నిత్యమల్లె బీరపూలూ, కాకరపూలూ పెట్టచ్చు. ఇది తల్లిగొబ్బెమ్మ యిది పిల్లగొబ్బెమ్మ. వీటిని మధ్యవుంచుతారు. పండుగానీ బెల్లంగానీ నై వేద్యం పెట్టి తెచ్చి అమరుస్తారూ.

“యెన్నాళ్లిలా పెడ్తారూ?”

నెలా, ఖోగివస్తుంది. సంక్రాంతివస్తుంది, ఆనాటిసాయం

కాలం, తల్లిగొబ్బెమ్మను ముగుమధ్యవుంచి, పిల్లనుంచి, చుట్టూ తిరుగుతూ గొబ్బితట్టుతారు. పాటలు పాడుతారు. గొబ్బియళ్ళో శకియా వినవే అని తట్టుతూ తిరుగుతారు.

వీటినేంచేస్తారు?

పదిన్నర వదకొండు వరకూయిక్కడేవుంచి, తర్వాతతీసి కెళ్ళి గొబ్బిపిడకలని గోడకి కొట్టిమధ్యలో చూపుడువేలుతో రంధంపడేట్టుచేస్తారు యెండాక వూడదీసిరెంటో వేపు యెండ బెట్టి, కొబ్బనారతాడుగానీ, అరిటి నారగానీ తెచ్చిదండగుచ్చి మేకుకి వేలాడదీస్తారు.

వాటివేం చేస్తారు?

రథసప్తమి వస్తుంది, ఆనాడు వీటిని కుప్పగాపెట్టి నిప్పు వేస్తే రగులుకొని చిన్నమంటవస్తుంది. దానిమీద పొంగలి వండుతారు, కొత్తబియ్యం వస్తాయిగదూ, వాటియెసరుపెట్టి, చిక్కని గంజివచ్చాక పాలుపోసిపొంగిస్తారు. పొంగిమంటలో పడాలిపాలు, చుట్టూపొంగి మంటలోపడుతుంది. మనమనస్సు గూడా సంతోషంతో అలాపొంగాలని. తర్వాత బెల్లంవేసి కలియ బెడతారు. ముద్దలాగా అవుతుంది అ పొంగలి అన్నం పర మాన్నం అన్నమాట, దాన్ని దింపి, చిక్కుడు కాయలు రెండెసి తీసుకుని రెండు పుల్లలుగుచ్చితే దానిపేరు రథం దానిమీదచిక్కడాకులేసి పొంగలి వడ్డిస్తారు. అయిదు ఆకులు సూర్యునికి, అయిదు అగ్నికి, అయిదుకుల దైవానికి దైవేద్యం పెట్టి పిల్లలకీ వంచితాముతింటారు. సూర్యునికి పూషడనిపేరు, పళ్ళు లేవు కనక పొంగలితింటాడు జారుగామెత్తగా తీయగా వుంటుంది.

సూర్యునికి పళ్లుయెందుకు లేవు!

అది మరో పెద్దపురాణగాథ. దక్షయజ్ఞానికి అందర్నీ ఆహ్వానించాడుగాని దక్షుడు, కూతుర్నీ అల్లునీ పిలవలేదు. అయినా దాక్షాయణి తానేవచ్చింది. సభలో శివునినింద విన లేక యోగాగ్ని కల్పించుకుని కాలిపోయింది. శివునికి వార్త అందింది. జటపీకి విసరగా వీరభద్రుడు పుట్టి సైన్యంతోవెళ్ళి అందర్నీ చావగొట్టాడు అపుడు సూర్యుని పళ్లుపూడిపోయినాయి రథసప్తమినాడు చిక్కుడాకులు బుజాల మీదా తలమీదా వుంచు కుని స్నానం చేస్తారు పిల్లలూ పెద్దలూ ఆ పిడకల వెలిబూడిధ ఆవుల కొత్తంలో చల్లుతారు.

వాటినికచ్చికలనరూ?

కచ్చికలే కాని పూజించాము గదూ.

పొద్దెక్కుతున్నది మళ్లా వస్తాను. ఇవన్నీ చేయటానికి ముగ్గేవేయటానికీ యెన్నింటికి లేస్తావూ?

తెల్లారుజామున అయిదింటికీ.

సరే ఆటైమ్‌కి నేనూవస్తాను. సాయం చేస్తా మాకివన్నీ లేవు. అసలు ముగ్గేవేయను నాలుగో అంతస్తుగదూ దొలత్‌ని గూడా తేవచ్చా. గచ్చు మిదా వేయచ్చా, ఒకటన్నా వేసి చూస్తాము.

సున్నం బెల్లం గానీ. పిండిబెల్లంగానీ కలిపిచిక్కగా చేసి దూది ముంచి వేయుచ్చు ఆరాలి. చెరగవు దొలత్‌ని గూడా తేవచ్చు. అందరూవేసుకోవచు. దీనిని రంగవల్లి అంటారు, ఇదిగూడా లలితకళే, ఇప్పుడు పోటీలు గూడా జరుపుతున్నారు

వీటి పుట్టుపూర్వోత్తరాలు కావాలినాకు.

అలాగె చెప్తా రేపు చెప్తా,

ఓపారి గోడకి కొట్టటం చూపితే నేను కొడతా.

అలాగే.

వస్తా అంటా వరుగెత్తింది క్రాంతికుమారి.

అన్నమాట ప్రకారం అయిదింటికి వచ్చింది కుమారి ఇద్దరూ వీధి చిమ్మి కల్లాపు చల్లారు పనిమనిషి పేడ బుట్టదొడ్లో పెట్టి వెళ్ళింది. బాగాకలిపి బంతులలాగా చేసి పీటలు వెల్లికలా వేసి వాటిమీదుంచారు. పాతచాటలోను, పాతపళ్లేలలోనూ పెట్టారు, చేతులు షికాయపొడితో కడుక్కని, సబ్బుతో కడుక్కని వచ్చి. గొబ్బిలను అలంకరించి నైవేద్యం పెట్టారు, వీధిలోకొచ్చి ముగ్గువేస్తున్నారు.

వీటికి పేర్లున్నాయా? అనడిగింది కుమారి, మాధవి వేయటం చూస్తూ తానూ వేయసాగింది చుక్కలూ పెట్టింది,

ఉన్నాయి, లతీగ, జాజిపందిరి, నిమ్మగుత్తి యేనుగు పాదం, గోపాదం, ద్రాక్షతీగ, పెళ్లి అరుగు, గోకర్ణ, పారు జాతం, మారేడుదళం, గోకర్ణం, మామిడాకు, శంఖులు, పులి చర్మం, గంధపుగిన్నె ధ్వజస్తంభం, వూయల. కాకరపూవు, భోగిపద్మం, భోగికుండల ముగ్గు పద్మవ్యూహం, శంఖం, చక్రం గదాపద్మం, తులసికోట, సాగరం, రథం అంటున్నాది మాధవి

నాకూడా నేర్పాలి, సాయంత్రం ఆరింటికివస్తా,

పెద్దకాగితం మీద పెన్సిలుతో వేసి కిందపేరు రాసివుంచా మధ్యలో రంగులు పరచచ్చు తర్వగానే వస్తాయి, అయిపో యింది, తెచ్చి అమరుద్దాము,

తెచ్చి చుక్కలమీద అందంగా అమర్చారు చేతులు పబ్బుతో కడుకున్నారు. దౌలతున్నీ సాగూడా వచ్చింది. అరుగుమీదకూచుని చూసింది. బాగా వెల్తురు వచ్చి సూర్యని లేతకిరణాలుపడి కలకలలాడినాయి.

యెంత బాగున్నాయో వరుసలు గూడా కనబడుతు న్నాయి! మాధవి జామిపళ్లు తెచ్చియిచ్చింది.

కథచెప్తావంటివే, ముగ్గులు మొదటవేసినదెవరు? ఇంకా టైమున్నది. త్వరగాచెప్తే వినిపోతాం మీభాగం ముందువరం డాలో నిలబడిచూస్తే మరింత అందంగా కనబడతాయి కూమారి పండుతింటూ అన్నాధి.

ఇలా కూచో మీపక్కన దౌలత్ అన్నది.

భూదేవిని పూజించటానికి రంగవల్లి కనిపెట్టారు. సుమతి అనే అమ్మాయికి పెళ్లిచేసి భర్తదగ్గిరకి పంపేశారు. రోజులు గడుస్తుండగా సుమతికి తెలిసిపోయింది, భర్తకి కుష్ఠ అనీ, అదివ్యాపిస్తున్నదనీ, అయినాసరే అసహ్యించుకోకుండా భర్తనే అంటిపెట్టుకుని పరిచర్య చేస్తూ ఆహారం అమరుస్తూ, మందులూ మాకులూ వాడుతున్నది. చివరికి లేవలేని స్థితికివచ్చాడు భర్త కాని తన మనసులోని కోరెను భార్యతో చెప్పాడు. జబ్బురాక ముందు ఆటాపాటా చూడటానికీ వినటానికీ భోగం స్త్రీ యింటికి వెళ్లేవాడట. ఇపుడలా వెళ్లాలని వున్నదిట, లేవలేడు.

సుమతి ఆలోచించింది. మిక్కిలిరొక్కములియ్యక చిక్కదురా తారకాంత అని తెలుసు. డబ్బులేదు. నగలూలేవు. ఒక వుపాయం కనిపెట్టింది. తెల్లారు జామున వెళ్లి వీధి చిమ్మికల్లాపి చల్లి రకరకాల రంగవల్లి తీర్చివచ్చేసేది. భోగంస్త్రీ దాసి చెప్పింది.

అమ్మ యెవరో అమ్మాయివచ్చి రంగవల్లి తీర్చివెళ్తున్నాది, ఇంటిముందు అందంగావుంచుతున్నది.

ఓరోజున భోగంస్త్రీ తెల్లారుజామునే లేచి వాకిట్లోచాటుగా నిలబడి చూసింది.

సుమతి వీధిచిమ్మి, కల్లాచల్లి ముగ్గుతీర్చివెళ్లబోయింది భోగంస్త్రీ వచ్చి సుమతిచెయ్యి పట్టుకుని నిలేసి అడిగింది.

యెందుకు తల్లీ! నాయింటి ముందు వీధి చిమ్మి ముగ్గులు తీరుస్తున్నావు యెవరునీవు! యేమికావాలి?.

నీతోనే పనిబడిందమ్మా నాపేరు సుమతి నాభర్త పేరు కేశిక, నాభర్తకి ఆటాపాటా అంటేప్రీతి నీయింటికి తీసికెళ్ళమన్నాడు దాచటమెందుకు. ధనంలేకపోగా, నాభర్తకుష్ఠితో బాధపడుతూ లేవలేనిస్థితికి వచ్చేశాడు. యేమి చేయను? నిన్నుమెప్పించాలి. నీ అనుమతి లభించాలి నాకు రంగవల్లిక అనేకళబాగావచ్చు. వేసిన ముగ్గువేయకుండా, రోజుకోరంగవల్లి తీర్చగలను ప్రకుతేనాకు నమూనా మెచ్చాకపోతావా అని వోరిమిపో వేస్తున్నాను అన్నాది,

అయ్యో! పిచ్చితల్లి నీభర్తను తీసుకురా నాకేమీ యివ్వక్కర్లేదు నీరంగవల్లి నాకు చాలా ఆనందం కలిగించింది

నెలనించీ వేస్తున్నావు ఆవాళరాత్రికి నీభర్తను తీసుకురా, అని వోదార్చి పంపింది సుమతిని,

భర్తభోనసమయాక ఒకపెద్ద తట్టలో చీరపరిచి అందులో అయన్ని వుంచి నెత్తిన పెట్టుకేళ్ళి భోగంస్త్రీ యింట్లో వుంచింది సుసుతి. ఆటాపాటా, సువాసనలు వెదజల్లే పొగలు, పూలదండలు, పన్నీరు, అత్తరు, గంధం తాగేందుకు మధువు అన్నీ అందాయి,

పోతానిహ అన్నాడు,

సుమతిలోపలికి వచ్చి భర్తను తట్టలో పెట్టుకుని తట్టనెత్తికెత్తుకుని యింటివైపు బయలుదేరింది ఇంకాతెల్లవారలేదు. బ్రాహ్మీముహూరం అంటే తెల్లారుజామున వలుగున్నార. చీకటిగావుండి దోవతప్పింది.

మాండవ్యుడు అనే మహామునికి, కొరుతవేయుట అనే శిక్షవేశాడు యమధర్మరాజు, బల్లెంతల్లకిందులుగా పాతి, దాని మొనమీద గుచ్చి వుంచుతారు అది శిలువవేసినట్లు వుంటుంది ఆబాధపడలేక యమధర్మరాజును తలుచుకుంటే వచ్చాడాయన.

యెందుకిలాటి దారుణ శిక్షవేశావు: అనడిగాడు.

నీబాల్యంలో నీవు తూనీగలను పట్టుకుని సన్ననిపుల్ల పట్టుకుని తూనీగలోకి యిటునించి అటుదూర్చి వినోదించావు, అదెంతబావుంటుందో తెలియాలని కొరుత వేయమన్నాను, అన్నాడు యమధర్మరాజు.

బాల్యంలో తెలియక చేస్తే యింతదారుణమైన శిక్షకు గురి చేస్తావా: అని పురిమాడు,

తెలిసిచేసినా, తెలియకచేసినా హింసహింసే. శిక్ష వేయాలి, బాలుడు నిప్పుముట్టుకుంటే బాలుడని తలచి కాల్చక మానుతుందానిప్పు?

బుద్ధి లేనివాడా! నీవు క్షుద్రయోని యందు పుడతావు, అని శాపమిచ్చాడు,

ఆయమధర్మరాజే వ్యాసభగవానునికి దాసికీ పుట్టాడు అది పెద్దకథే,

అది గూడా చెప్పేయ్. ఆరున్నరేదా అయింది యేడింటికి వెళ్ళిపోతాం, అన్నారు, కూచునే,

సత్యవతీ దేవి యిద్దరుకొడుకులూ పోయారు కోడళ్లు సంతులేదని యేడ్చారు, సత్యవతీ దేవితన మొదటిబిడ్డను వ్యాసభగవానుని ధ్యానించింది తనచింతా తనకోడళ్లదుఃఖం చెప్పింది. వారిని తన ఆశ్రమానికి పంపమన్నాడు వ్యాస మహర్షి.

అత్తగారు మొదట అంబిక అనే పెద్దకోడల్ని పంపింది. సుందరుడూ యవ్వనుడూ అనివూహిస్తూ వెళ్ళింది అంబిక నల్లనివాము గడ్డాలూమీసాలూ, జటాజూటం, కాషాయాంబరాలుచూసి భయపడి కళ్ళుమూసుకున్నది. ధృతరాష్ట్రుడనే పుట్టుగుడ్డి బిడ్డకలిగాడు తర్వాత అంబాలిక అనే రెండవకోడల్ని పంపింది. ఆకోడలూ అలాగే వూహిస్తూ వెళ్ళింది వ్యాస మహర్షిని చూసి వెలవెలబోయింది,ఆమెకు పాండుఅనే తెల్లని తెలుపుతో కొడుకు గలిగాడు. ఆతెలుపుని బొల్లి అంటారు చర్మ వ్యాధి అది అత్తగారు దుఃఖించింది. పెద్దకోడలికి ధైర్యం

చెప్పిమళ్లాపొమ్మన్నది. అంబికకు పోవాలనిలేదు, ఒకదాసిని పిలిచి తనలాగా అలంకరించి, బాగాధనాశచూపి పంపింది, దాసికి మహర్షులంటే యేవగింపూలేదు, భయమూలేదు. రోజూ చూస్తూనేవుంటుంది. సేవచేస్తుంది, దాసి వెళ్ళి వ్యాసమహర్షిని మెప్పించింది. ఆమెకొడుకే మహాత్మా విదుర. అని అరుగు దిగింది, మాధవి,

చాలాబావున్నాయి మాధవీ ఇంకా వినాలనున్నాది. అవన్నీ తరవాత చెప్పొదువుగానీ. సుమతికథ పూర్తి చేయి సుమతి యింటికి వెళ్తున్నది, అంతవరకూ వచ్చాము,

శ్రద్ధగావింటున్నారిద్దరూ చీకట్లో దారిసరిగా కనబడటం లేదు, సుమతి మాండవ్యుని పక్కగానడిచింది తట్టలో వున్న భర్త మాండవ్యుని కాళ్లకు తాకాడు ఆయనబాధ రెట్టింపైంది, భరించలేక,

నాబాధరెట్టింపు చేసినవాడు సూర్యోదయంకాగానే తల పగిలిచనిపోతాడు అని శపించాడు.

అది విని సుమతియేడిచింది ఇంటికెళ్ళింది,

సూర్యోదయం కాకుండా వుండుగాక అన్నది తెల్లవారనే లేదు, అంతాచీకటి ఇదంతా దేవతలకి తెలిసి అనసూయాదేవిని వెంటబెట్టుకొచ్చి వేడుకున్నారు సూర్యోదయంకానీ తల్లీ ప్రాణు లన్నీ జీవశక్తి అందక కూలిపోతాయి,

నాభర్త నిర్జీవుడౌతాడు అన్నాది సుమతి,

అనసూయాదేవి అత్రిమహాముని భార్య ఆమె త్రిమూర్తు లను పసివారిగా మార్చగలిగిన శక్తిమంతురాలు,

ఆకథ విన్నాము మాధవీ; సతీ అనసూయ అనిసినిమా గూడా చూశాము మీపురాణగాధలు ఇంటరెస్టింగావుంటాయి, కానిపూర్తిచేయి అన్నానారు,

ఆ అనసూయాదేవి వచ్చి, సుమతిని వోదార్చిధైర్యం చెప్పింది, సూర్యోదయం కావాలి అనమ్మా సుమతీ: ప్రాణి కోటికి జీవదానమిచ్చిన దానివౌతావు, నీసాటి స్త్రీనీనేలేదా భర్త విలువనాకు తెలియదా? నీభర్తను మళ్లాబతికిచంగలను కుష్ఠ గూడా నయుం జేయంగలను నీవంటి నీభర్తకి చాలాప్రేమా గౌరవమూ. మీరిద్దరూ సుఖంగా జీవింతురుగా.

సుమతి అనసూయాదేవికి మొక్కి సూర్యోదయంకావాలి అన్నది, సూర్యుడుదయించాడు. సుమతిభర్త నిర్జీవుడైనాడు. అనసూయాదేవి, తనభర్త మధ్యానించి, తన పాతివత్య మహిమవల్ల, తనకమండలంలోని పవిత్రగంగాజలం చల్లి సుమతిభర్తను బతికించింది, ఆరోగ్యవంతుని చేసింది. అంతా సంతోషించారు. అని ముగించింది మాధవి.

చాలాబావుంది యేడుగంటలైంది పోతాము వచ్చి గొబ్బిలు గోడకి పిడకలు కొట్టిపెడతాము ముగ్గులు వేసిచ్చావు వచ్చాయి మేమురోజూ వచ్చి వేసిపెడతాము కాగితాలు బొత్తి పెట్టింది చివరిది చూపి అడిగింది,

దీని పేరేమిటి?

అవి వైకుంఠద్వారాలు. ఆరోజునముక్కోటి యేకాదశి కొందరు వైకుంఠ యేకాదశి అంటారు. ఆరోజు రథయాత్ర జరుగుతుంది రథం ఒకచోట అపుతారు అనాడు వైకుంఠ ద్వారాలు తీసి వుంటాయి అని దేవునికి మొక్కి, రథచక్రానికి టెంకాయకొట్టి వళ్లూపూలూ పసుపూ కుంకుమా అర్పించి హారతిచ్చి, వంగి రథం కిందనించి దూరి అవతలికి పోతారు.

మేం గూడా రావచ్చా.

అందరూ రావచ్చు దేవునికి భేదభావంలేదు. అందరూ తనబిడ్డలే అనుకుంటాడు మీకునమ్మక ముండాలి.

థాంక్స్ అంటూ యిద్దరూ కాగితాలు తీసుకుని వెళ్లిపోయారు.

-(-)-